# ఆదిత్యా బిర్లా ప్రైవేట్ లేబుల్ ఉత్పాదన

విశాఖపట్నం(వి.వి) : ఆదిత్యా బిర్లా రిటైల్ లిమిటెడ్ రిటైల్ విభాగమైన మోర్ సూపర్ మార్కెట్స్ విశాఖలో తన సొంత ప్రైవేట్ లేబుల్ ఉత్పాదనలను ప్రకటించింది. ఈ సందర్భంగా స్థానిక ఒక హోటల్‌లో ఏర్పాటుచేసిన విలేక రుల సమావేశంలో కంపెనీ సీఈఓ థామస్ వర్గేస్ మాట్లాడుతూ దాదాపుగా అన్ని రంగాల్లోనూ ప్రతీ ఒక్క రకం రిటైలింగ్‌లోనూ, ప్రైవేట్ బ్రాండ్‌లు క్రమంగా గణనీయ స్థాయిలో మార్కెట్ షేర్‌ను పొందుతున్నట్టు ఇటీవల ధోరణులు వెల్లడిస్తున్నాయన్నారు. ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కేరళలల్లో 337 స్టోర్‌లు, ఆంధ్రప్రదేశ్‌లో మోర్ సూపర్‌మార్కెట్ 150 వుండా అందు లో విశాఖలో 30స్టోర్స్ వున్నాయ న్నారు. కొనుగోలు దారులకు షాపింగ్ అనుభూతిని మరింత మెరుగుపర్చడమే తమ సంస్థ ముఖ్య ఉద్దేశ్యమని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో సంస్థ ప్రతి నిధి శశిగుమ్మా, సిబ్బంది పాల్గొన్నారు.